ఘనంగా మాతృభాషా దినోత్సవం

ప్రొద్దుటూరు కల్చరల్ : ఇతర భాషలలో మాట్లాడటం గొప్పగా భావించి మన మాతృభాష తెలుగును మరువద్దని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక మున్సిపల్ గాంధీ పార్కులోని తెలుగు తల్లి విగ్రహానికి తెలుగు పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో పూలమాల సమర్పించారు. తెలుగు అధికార భాషా సంఘం సభ్యుడు తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ మన రాష్ట్రంలో కన్నా విదేశాలకు వెళ్లిన వారు తెలుగు చక్కగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. పట్టణంలో దుకాణాల బోర్డులను తెలుగులోకి మార్చాలని కమిషనర్‌ను కోరారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రంగస్వామి, తెలుగు పరిరక్షణ సంఘం కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, సాధు గోపాలకృష్ణ, ప్రభుకుమార్, పాములేటి, బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్, ఆరవేటి నాగరాజు, కొత్తపల్లె శీను, పుత్తూరు సుబ్రహ్మణ్యం, గంగాధర్ పాల్గొన్నారు.

తెలుగు భాష గొప్పతనాన్ని నలు దిశలా చాటాలి

ప్రొద్దుటూరు : తెలుగు భాష గొప్పతనాన్ని నలు దిశలా చాటాలని, ఇంటింటా ఆదరించాలని ప్రముఖ రచయిత, తెలుగుభాషోపాధ్యాయుడు డీకే చదువుల బాబు తెలిపారు. మండలంలోని కొత్తపేట ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగు తల్లి, సుప్రసిద్ధ కవుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నమస్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు హిమజాత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, కృష్ణ మాధవీలత, పద్మావతి, శాంతకుమారి పాల్గొన్నారు.


తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల సమర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, తెలుగు భాషాభిమానులు


రూపకం ద్వారా భాష ప్రాధాన్యత తెలుపుతున్న బాలికలు

బద్వేలు అర్బన్ : మాతృభాషను పరిరక్షించుకునేందుకు విద్యార్థులు నడుం బిగించాలని బద్దెన కళాపీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక గౌతమ్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాతృదేశాన్ని, మాతృమూర్తిని, మాతృభాషను మరిచిపోతే మనుగడే లేదన్నారు. మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదన్నారు. అయితే ఆ ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు సుమతి శతకం ప్రాధాన్యతను వివరించి వారికి పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ ఎస్.రవికుమార్‌రెడ్డి, తెలుగు అధ్యాపకులు ఎస్.సుధాకర్, రెడ్డిసేవా సంఘం ఉపాధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

చాపాడు: మండల పరిధిలోని లక్ష్మీపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెడ్ టీచర్ జవహర్ మున్నీర్ ఆధ్వర్యంలో మాతృభాష గురించి విద్యార్థులకు వివరించారు. ఇదే క్రమంలో తెలుగు తల్లి వేషధారణలో విద్యార్థులకు తెలుగు భాష గొప్పదనం గురించి తెలియజేశారు. తెలుగు భాష గురించి సూక్తులు రాయించి చార్టులు గీయించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.

పోరుమామిళ్ల: మాతృభాషను కాపాడుకోకుంటే కనుమరుగై పోతుందని రామాయపల్లె ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుపాకుల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఆయన వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

క్లుప్తంగా

అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : ఎస్‌కేఎస్‌సీ డిగ్రీ కాలేజిలో ఖాళీగా ఉన్న హిస్టరీ, కామర్స్ అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్.రామచంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు, ఏపీ సెట్, యూజీసీ నెట్, బోధనలో అనుభవం కలిగిన వారు ఈనెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 25న డిగ్రీ విద్యార్థులకు డెమో క్లాసులు ఇవ్వాలని పేర్కొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి


తిరువెంగళాపురంలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

బద్వేలు అర్బన్ : గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని తొట్టిగారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ పేర్కొన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తిరువెంగళాపురం సచివాలయంలో దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యాధిగ్రస్తులతో పాటు గర్భిణులు, బాలింతలకు వైద్యపరీక్షలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు గర్భస్థ సమయంలో ఎలాంటి ఒత్తిడులకు లోను కాకుండా ప్రశాంత జీవనం గడపాలన్నారు. తరుచూ బీపీ, హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకుంటూ ఉండాలని సూచించారు. అనంతరం ఆయా వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, సీహెచ్ఓ హర్షిత, హెల్త్ అసిస్టెంట్ జనార్దన్‌రావు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ బహిరంగ సమావేశం

రాజుపాళెం: రాజుపాళెంలోని ఇందిరాక్రాంతి పథం కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ బహిరంగ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సయ్యదున్నీసా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు, ఉపాధి హామీ కూలీలు, ఉపాధి సిబ్బంది, పంచాయతీ అధికారులు, మహిళా సంఘం సభ్యులు హాజరు కావాలని ఆమె కోరారు.

దుస్తులు పంపిణీ

కాశినాయన: మండలంలోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, తోమాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో వారి ప్రతినిధి ఎల్.ప్రసాద్‌రెడ్డి ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదివే పేద విద్యార్థులకు చేయూతనివ్వాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా దినోత్సవం నిర్వహించాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాలలక్షుమయ్య మాదిగ, డప్పు చర్మకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ మనోహర్‌రెడ్డికి వారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేద మహిళలకు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలకు 400 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని, పట్టణాల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎమ్మార్పీఎస్ నాయకులు రామకృష్ణ, రాముడు, పెద్ద నరసింహులు, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

28న డాక్టర్ జానమద్ది వర్ధంతి సభ

కడప కల్చరల్ : బ్రౌన్ గ్రంథాలయ రూపశిల్పి, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి 9వ వర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 28న స్థానిక సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో స్మారక సభను నిర్వహిస్తున్నామని బ్రౌన్ కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి యోగి వేమన విశ్వవిద్యాలయం బాధ్య ఉప కులపతి ఆచార్య రంగ జనార్దన ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, కుల సచివులు ఆచార్య వైపీ వెంకట సుబ్బయ్య సభాధ్యక్షులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ప్రధాన వక్తగా సీనియర్ అవధాని డాక్టర్ మేడసాని మోహన్, విశిష్ట అతిథులుగా శ్రీ అచలానంద ఆశ్రమం పీఠాధిపతి స్వామి విరజానంద హాజరవుతారన్నారు.

సభలను జయప్రదం చేయండి

కడప ఎడ్యుకేషన్: రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) 8వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి కోరారు. ఇందుకు సంబంధించిన మహాసభ పోస్టర్స్‌ను కడప నగరంలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో కళాశాల అధినేత సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. 8వ రాష్ట్ర మహాసభలను ఈనెల 26,27,28 తేదీలలో మూడు రోజులపాటు ఒంగోలు పట్టణంలో నిర్వహించబడుతుందని తెలిపారు.

ఇంటింటికి బియ్యం పంపిణీ చేయాలి

ప్రొద్దుటూరు : ఎండీయూ ఆపరేటర్లు ఇంటింటికి సక్రమంగా బియ్యం పంపిణీ చేయాలని తహసీల్దార్ నజీర్ అహ్మద్ తెలిపారు. మంగళవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో తహసీల్దార్ ఎండీయూలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేటర్లు ఇష్టానుసారంగా కాకుండా రోజూ రేషన్ కార్డుదారులకు బియ్యం అందించాలని సూచించారు. ఎండీయూ ఆపరేటర్లు ఏ రోజుకు ఎంత మంది రేషన్ కార్డులకు ఎంత బియ్యం అందిస్తున్నారో ఏ రోజుకారోజు సమాచారం తమ వద్ద ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. కొంత మంది ఆపరేటర్లు రోజూ కోకుండా తమకు వీలున్నప్పుడు వెళ్లి బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తమకు తెలుస్తోందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిబంధనలను పాటించాలని కోరారు. సమావేశంలో ఎంఎల్ఆర్ఐ సాయిప్రసాద్, ఆర్ఐ నాగమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లను పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ


డాక్టర్‌తో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ శాంతికళ

ప్రొద్దుటూరు క్రైం : పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను మంగళవారం సాయంత్రం డిప్యూటీ డీఎంహెచ్ఓ శాంతికళ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్ట ప్రకారం ప్రతి స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నడుచుకోవాలన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు చేయడం నేరమన్నారు. ప్రతి గర్భవతికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ కాల పరిమితి ముగిసిన వారు రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు. నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్బీకేలు రైతులకు నేస్తాలు


సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు రైతులకు నేస్తాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి స్వగ్రామమైన కానపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల ద్వారా పొందిన వివరాలను లబ్ధిదారులకు వివరించి సంక్షేమ బావుటా బుక్‌లెట్‌లను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ సచివాలయాలతో పాటు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని చెప్పారు. ఇప్పటికే ఆర్బీకేల ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, టీటీడీ పాలకమండలి సభ్యుడు టంగుటూరు మారుతిప్రసాద్, వార్డు మెంబర్లు తిరుపాల్‌రెడ్డి, రమణారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ప్రొద్దుటూరు కన్జూమర్స్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షురాలు గజ్జల కళావతి, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, జిల్లా ప్రభుత్వాస్పత్రి సలహా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మీనాపురంలో...

కొత్తపల్లె గ్రామ పంచాయతీ మీనాపురం, గండ్లూరు కొట్టాలు గ్రామాల్లో బుధవారం ఉదయం 7.30 గంటల నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి తెలిపారు.

'పది' విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

డీఈఓ దేవరాజు

బద్వేలు అర్బన్ : పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి రాబోవు పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి దేవరాజు పేర్కొన్నారు. స్థానిక పూసలవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి జగనన్న గోరుముద్ద అమలు తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ఎగువ స్థాయిలోని విద్యార్థులతో సమానంగా తీసుకురావాలన్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన ఎల్ఐపీ కార్యక్రమం ఏవిధంగా అమలవుతుందని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. రాబోవు ఫైనల్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని చదువులో వెనుకబడిన విద్యార్థుల్లో అభ్యసనాభివృద్ధిని పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఉపాధ్యాయులు చెంద్రాయుడు, బాలయ్య, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ దేవరాజు

ఉత్సాహంగా వసంతోత్సవం

ముగిసిన వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవాలు


స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తుల ఎదుట వసంతోత్సవం నిర్వహిస్తున్న మహిళలు


పూర్ణాహుతి సమర్పిస్తున్న వేదపండితులు

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవాలు మంగళవారం వైభవంగా ముగిశాయి. ఈ ఉత్సవాలను ఐదు రోజుల పాటు నిర్వహించారు. చివరి రోజు వసంతోత్సవాన్ని ఉత్సాహంగా చేపట్టారు. ఉదయం వీరబ్రహ్మ సుప్రభాతం, నామసంకీర్తనం, ఉపనిషత్ పారాయణం, బలిహరణం, అభిషేకం, సహస్రనామార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కొట్నోత్సవం, వసంతోత్సవం సంబరంగా సాగాయి. గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఉత్సవమూర్తులు పురవీధుల మీదుగా దర్శనమిచ్చారు. స్వామి వారి అభిషేక జలాలను వసంతాలుగా భక్తులపై చల్లి ఉత్సవాన్ని నిర్వహించారు. సర్వేజనా సుఖినోభవంతు అంటూ వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ వేద పండితుల మంత్రోచ్ఛారణతో ఉత్సవాలు నిర్వహించారు. పూర్ణాహుతి సమర్పించి, అవభృథ స్నానం చేశారు. రాత్రి బలిహరణ, ధ్వజపటోద్వాసనం, దేవతోద్వాసనం తదితర కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవదాయశాఖ ఏసీ, మఠం ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ, మేనేజర్ ఈశ్వరాచారి పర్యవేక్షణలో, ఇడమకంటి జనార్దన శివాచార్య, పడకండ్ల వెంకటాచార్యులు, పాలేపల్లి రామబ్రహ్మం ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. దివంగత మఠాధిపతులు శ్రీ వీరబోగ వసంత వెంకటేశ్వరస్వాముల వారి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి, శ్రీ వీరభద్రస్వామి, వీరంభట్లయ్యస్వామి, దత్తాత్రేయస్వామి, వరదరాజస్వామి, శ్రీ వీరబోగ వసంత వెంకటేశ్వరస్వాముల సోదరులు వీరభద్రస్వామి చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఉభయ దాతలు పశ్చిమగోదావరి జిల్లా సమిశ్రగూడెంకు చెందిన ముళ్లపూడి సూరన్నగారి సతీమణి సత్యవతమ్మ, కడప గాంధీనగర్‌కు చెందిన డైమండ్ వాటర్ మినరల్స్ కంపెనీ నిర్వాహకులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో మొదటి స్థానం

గోపవరం : జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో జిల్లాలో గోపవరం మండలం మొదటి స్థానంలో ఉన్నట్లు మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ తెలిపారు. మంగళవారం కాలువపల్లె గ్రామ సచివాలయ పరిధిలో జరుగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన అనంతరం సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల టార్గెట్‌ను జిల్లా కలెక్టర్ విజయరామరాజు కేటాయించిన ప్రకారం నాలుగు వారాలకు సంబంధించి 68 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. దీంతో వంద శాతం పురోగతి సాధించినట్లు ఆయన తెలిపారు. మండలంలో 428 ఇళ్లు మంజూరు కాగా మార్చి 22వ తేదీ లోపల సుమారు 160 ఇళ్లు పూర్తి చేసి సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావడానికి సహకరించిన హౌసింగ్, సచివాలయ సిబ్బందిని ఆయన అభినందించారు.


కాలువపల్లెలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి నాగరాజ

అప్రమత్తతే ఖాతాదారులకు రక్ష


ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్న మేనేజర్ నవీన్‌కుమార్‌రెడ్డి

బద్వేలు : బ్యాంకు ఖాతాదారులు తమ ఖాతాల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని రంగసముద్రం ఎస్బీఐ మేనేజర్ నవీన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన బ్యాంకులతో ఖాతాదారులకు సైబర్ నేరాలు–నగదు మోసాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్ (ఏఈపీఎస్) ద్వారా మోసాలు జరుగుతున్నాయని చెప్పారు. కొంతమంది సోషల్ మీడియాలో బ్యాంకులో అక్రమాలు జరుగుతున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఖాతాదారుల అకౌంట్లలో నగదును (ఏఈపీఎస్) పద్ధతిలో మోసపూరితంగా తస్కరిస్తున్నారని చెప్పారు. దీనికి ఖాతాదారులు అవసరమైన జాగ్రత్తలు పాటిస్తే మోసాలను నివారించ వచ్చన్నారు. ఆధార్‌ను లాక్ చేసుకోవడం, ఓటీపీలను ఎవరికి చెప్పకపోవడం, అనవసరమైన లింక్‌లు, మెసెజ్‌లను తెరవకపోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వెంకటరామిరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నిరాశ్రయుల వసతి గృహంలో వృద్ధులకు పండ్లు పంపిణీ


వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బద్వేలు అర్బన్ : ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని తెలుగుగంగ కాలనీలోని నిరాశ్రయుల వసతిగృహంలో వైఎస్సార్ సీపీ నాయకులు వృద్ధులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. స్థానిక మైదుకూరురోడ్డులో వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ కన్వీనర్ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి గోవిందరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, సివిల్‌సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకుడు బంగారుశీనయ్య, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ కన్వీనర్ ఈగయద్దారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు గోపాలస్వామి, ఆర్.వి.సాయిక్రిష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మిదేవి శ్రీరాములు, వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, గోపవరం మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో..

బద్వేలు : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పుట్టినరోజు వేడుకలను పోరుమామిళ్లలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ సి.బాషా ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి సలహాదారు నాగార్జునరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ రమణారెడ్డిలు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం డీసీ యువసేన అధ్యక్షుడు చాపాటి సాయినారాయణరెడ్డి, చాపాటి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు, పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఉప మండలాధ్యక్షులు చెన్ను రాజశేఖర్, కో ఆప్షన్ సభ్యులు అల్లా, నాయకులు డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, వసంతరాయలు తదితరులు పాల్గొన్నారు.

అనార్తులకు అన్నదానం

బద్వేలు: శాసనమండలి సభ్యులు డీసీ గోవిందరెడ్డి పుట్టినరోజు సందర్భంగా సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిత్తా రవి ప్రకాష్‌రెడ్డి, మదర్‌థెరిస్సా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ గిరిప్రణీత్‌రెడ్డి మంగళవారం ఎంటీఎఫ్ క్యాంటీన్‌లో పేదలకు ఉచిత అన్నదానం చేశారు. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ బాషా, ఎంపీటీసీ ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన : మండలంలోని బాలమ్మసత్రంలోని వృద్ధులకు ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సురేష్‌లు అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు.

నిబద్ధతతో విధులు నిర్వహించాలి

బద్వేలు : సచివాలయ సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలని పోరుమామిళ్ల మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్ల స్త్రీ శక్తి భవన్‌లో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సంక్షేమ కార్యదర్శులు, వీఆర్వోలకు పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. రికార్డుల నిర్వహణతో పాటు అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు. నిజాయితీతో పని చేసి పేదల ఉన్నతికి పాటు పడాలన్నారు. మండలాన్ని జిల్లాలోనే ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు. ఎంపీడీఓ నూర్జహాన్, హౌసింగ్ ఏఈ రమేష్‌బాబు, ఏపీఎం అశోక్‌రెడ్డి, ఏపీఓ ఖాజా పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి చంద్రశేఖర్

ఊబకాయంతో అనారోగ్య సమస్యలు

ప్రొద్దుటూరు క్రైం : ఊబకాయంతో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని డాక్టర్ కోన లక్ష్మీకుమారి తెలిపారు. స్థానిక నాగలక్ష్మి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్‌లో యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం బేరియాట్రిక్ సర్జరీపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్ డాక్టర్ లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఊబకాయం వల్ల షుగర్, గుండె పోటుతో పాటు 15 రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యాయామం, ఇతర ఎక్సర్‌సైజ్‌లతో తగ్గించలేని అధిక బరువును బేరియాట్రిక్ సర్జరీతో తగ్గించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో డాక్టర్ ఆదిత్య ఎస్ఎస్ఎస్ కల్యాణ్ కొండేట, కాకర్ల బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ కోన లక్ష్మీకుమారి

ప్రాక్టికల్స్ పేరుతో ప్రైవేట్ కళాశాలలో అక్రమాలు

కడప ఎడ్యుకేషన్: ప్రాక్టికల్స్ పేరుతో అక్రమాలకు పాల్పడే కార్పొరేట్, ప్రైవేటు జూనియర్ కళాశాలపై విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన పీడీఎస్‌యూ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఇంటర్ ఒకేషనల్ ప్రాక్టికల్స్ జరుగుతున్నాయన్నారు. ఇందులో కొన్ని ప్రాంతాల్లో అధిక మార్కులు వేయిస్తామని విద్యార్థుల నుంచి 13 వందల నుంచి 2 వేల వరకు డబ్బులను వసూలు చేశారని ఆరోపించారు. వీటికి సంబంధించి ఎటువంటి రసీదు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీస్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనంతోనే అధిక దిగుబడి

ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసచారి

కడప అగ్రికల్చర్: నాణ్యమైన విత్తనంతోనే అధిక పంట దిగుబడి పొందవచ్చని ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసచారి పేర్కొన్నారు. మంగళవారం ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఏఆర్ఎస్ ఆధ్వర్యంలో విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాన్ని అందించడం కోసం ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విత్తనోత్పత్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. కేవీకే, ఏరువాక కో–ఆర్డినేటర్లు వీరయ్య, మురళీకృష్ణ, సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త జాన్సన్‌లు విత్తనోత్పత్తి అవశ్యకత గురించి రైతులకు వివరించారు. నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేసుకున్నప్పుడే మంచి దిగుబడిని సాధించవచ్చన్నారు.

ఎస్టీలకు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించడం చరిత్రాత్మకం

కడప రూరల్ : ప్రపథమంగా ఎస్టీ వర్గానికి ఎమ్మెల్సీ సీట్లను కేటాయించడం చారిత్రాత్మకమని బంజారా సేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఐ.శివానాయక్ తెలిపారు. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ అధ్యక్షతన మంగళవారం స్థానిక వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో సమావేశాన్ని హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ గిరిజన వర్గాలను రాజకీయంగా గుర్తించి ప్రోత్సహించడం సంతోషదాయకంగా ఉందన్నారు.